క్లుప్తంగా

మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు

కందుకూరు రూరల్: మండలంలోని జి.మేకపాడు ఏపీ మోడల్ స్కూల్‌లో ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ స్వర్ణ రంగారావు తెలిపారు. ఈ నెల 25వ తేదీ లోగా అర్హులైన బాల, బాలికలు ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. www.cre.ap.gov.in, apmr.ap.gov.in వైబ్ సైట్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్ష ద్వారా సీట్లు కేటాయిస్తామని, అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

రేపు ఉచిత సున్తీ

పామూరు: ముస్లిం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 6 గంటలకు పామూరు విరువూరురోడ్డు షాదీఖానా ప్రాంగణంలో ఉచిత సున్తీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంఘ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ హుస్సేన్, గౌరవాధ్యక్షుడు షేక్ హాజీగౌస్ తెలిపారు. స్థానిక సంఘ కార్యాలయంలో వారు సున్తీకార్యక్రమ వివరాలు తెలియజేశారు. పేద ముస్లింల పిల్లలు సున్తీలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రషీద్, పామూరు మండల అధ్యక్షుడు షేక్.సలీం, లిబర్టీ ఖాదర్‌బాషా, మండల ఖాజీ ఖాదర్‌బాషా, సంఘ నాయకులు, ముస్లిం సంఘం నాయకులు పాల్గొన్నారు.

11న బహిరంగ వేలం

సింగరాయకొండ: పాతసింగరాయకొండలో ప్రసిద్ధిగాంచిన వరాహలక్ష్మీనరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ ఐటమ్‌లకు సంబంధించి ఈనెల 11వ తేదీన బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఈఓ పి.కృష్ణవేణి, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు తెలిపారు. ఈ నెల 30వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు బ్రహ్మోత్సవాల సందర్భంగా కొబ్బరికాయల విక్రయం, కొబ్బరి చిప్పలు పోగు చేసుకోవడానికి వేలం నిర్వహించనున్నట్లు ఈఓ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు వేలంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

సివిల్ సప్లైగోడౌన్‌కు తరలింపు

కందుకూరు: పట్టణంలోని పామూరురోడ్డు దత్తసాయి రైస్‌మిల్లులో ఆదివారం రాత్రి పట్టుబడ్డ రేషన్ బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మిల్లులో అక్రమంగా నిల్వ ఉంచిన 36 టన్నుల (720బస్తాలు) అధికారులు ఆదివారం రాత్రి దాడులు నిర్వహించి పట్టుకున్నారు. అయితే ఈ బియ్యం ఎవరివి, ఎక్కడి నుంచి వచ్చినవి అనే విషయాలు మాత్రం ఇంకా వెల్లడి కాలేదు. దీనిపై 6ఏ కేసు నమోదు చేసిన రెవెన్యూ, సివిల్ సప్లైశాఖ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టుబడ్డ బియ్యాన్ని సివిల్ సప్‌లై గోడౌన్‌కి తరలించారు. ఈ సంఘటనలో గట్టుగా సాగుతున్న రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం బట్టబయలైనట్లు అయింది.

రాజగోపురానికి విరాళం అందజేత

కందుకూరు: జనార్దనస్వామి దేవాలయ రాజగోపుర నిర్మాణానికి కందుకూరు పట్టణానికి చెందిన సుధాకర్‌రావు, లక్ష్మీపార్వతి సరస్వతి దంపతులు రూ.25,116 విరాళాన్ని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి సమక్షంలో సోమవారం అందజేశారు. తమ తల్లిదండ్రులు వెంకటరంగయ్య, జయలక్ష్మమ్మ జ్ఞాపకార్థం విరాళం అందజేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో జనార్దనస్వామి దేవాలయ ట్రస్టుబోర్డు చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన బహిరంగ వేలం

కందుకూరు అర్బన్: స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాల ఎదురుగా నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాపుల నంబర్ 4,10,12,13,14,15,16లను నెలసరి అద్దెకు ఇవ్వడానికి కమిషనర్ ఎస్. మనోహర్ సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో బహిరంగ వేలంపాట నిర్వహించారు. వేలంపాటలో షాపు నంబరు 10 రూ.16వేలకు, షాపు నంబర్ 12కి రూ.14,500, షాపు నంబర్ 13కి రూ.15,500, షాపు నంబర్ 14 రూ.19వేలకు, షాపు నంబర్ 15కి రూ.21వేలకు, షాపు నంబర్ 16కి రూ.24వేలకు పాడి దక్కించుకున్నట్లు తెలిపారు. షాపు నంబర్ 4కి నెలసరి అద్దె తక్కువ రావడంతో పాటను రద్దు చేసి మరలా ఈ నెల 11న నిర్వహిస్తామని కమిషనర్ పేర్కొన్నారు.

అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు

- వైద్యశాలలో లంచాలు తీసుకోవడంపై ఎమ్మెల్యే మానుగుంట ఆగ్రహం


సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మానుగుంట

ఉలవపాడు: వైద్యశాలలో సిబ్బంది లంచాలు తీసుకోవడం మంచి పద్ధతి కాదని ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సీహెచ్‌సీ వైద్యశాలలో సోమవారం జరిగిన వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వైద్యశాలలో ఆపరేషన్‌లు చేసే సమయంలో డబ్బులు వసూలు చేస్తున్నారని తనకు చాలా మంది ఫోన్లు చేసి ఫిర్యాదు చేస్తున్నారని, ఇలా ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ వైద్యశాలకు అధికంగా వచ్చేది పేదలు, ఎస్సీ, ఎస్టీలేనని, వారి దగ్గర నగదు వసూలు చేయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం జీతాలు ఇస్తున్నా ఇలా ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. వైద్యశాలలో మధ్యవర్తిగా ఉంటూ నాగరాజు అనే అవుట్ సోర్సింగ్ ఉద్యోగి డబ్బులు వసూలు చేస్తున్నాడని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. నాగరాజు అనే ఉద్యోగిని పిలిచి ప్రశ్నించగా మత్తు వైద్యులు లేరని, ఆయన కోసం వసూలు చేయాలని గైనకాలజిస్టు శివానంద్ చెప్పడంతో తాను వసూలు చేశానని తెలిపారు. ఆపరేషన్ సమయంలో మత్తు వైద్యుని కోసం ఇలా చేశారని గైనకాలజిస్టు చెప్పడంతో..పేదల దగ్గర ఇలాంటివి వసూలు చేయడం ఎక్కడా లేదని, మిగిలిన చోట్ల మత్తు వైద్యుడిని తీసుకువచ్చినా ప్రభుత్వమే ఇస్తుంటే మీరు ఎందుకు ఇలా చేస్తున్నారని వైద్యసిబ్బందిపై మండి పడ్డారు. వసూళ్లకు పాల్పడుతున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి నాగరాజును తొలగించాలని కమిటీ ఏకగ్రీవ తీర్మానం చేశారు. లంచాల వసూళ్లపై ఉన్నతాధికారుల విచారణ జరిగేలా ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. దాతల సహకారంతో వైద్యశాలలో అదనపు వసతులు, సామాగ్రి అందచేస్తే వారి సేవలను దుర్వినియోగపరస్తూ పేదల దగ్గర డబ్బులు వసూలు చేయడం పై ఆయన మండిపడ్డారు. ఫిబ్రవరి అజెండాలో ఆమోదించిన అంశాలను ఇంతవరకు ఎందుకు చేయలేదని అడిగారు. వైద్యశాలలో బెడ్‌షీట్లు కొనాలని మంచి వాతావరణం కల్పించాలన్నారు. మంచి వాతావరణం సగం జబ్బును నయం చేస్తుందన్నారు. ప్రస్తుత ఆరోపణల దృష్ట్యా విచారణ జరిపించాలని అన్నారు. వైద్యశాల అభివృద్ధికి అందరూ కృషి చేయాలన్నారు. వైద్యాధికారి సుబ్బారెడ్డి, పిల్లల వైద్య నిపుణులు సతీష్‌బాబు పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


పథకాల లబ్ధి బుక్‌లెట్ అందచేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

సంక్షేమ పథకాలతో ఆర్థిక భరోసా

- ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్

పీసీపల్లి,(కనిగిరి రూరల్): సంక్షేమ పథకాల అమలుతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, రాష్ట్రంలో సుభిక్ష పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. పీసీపల్లి మండలంలోని నేరేడుపల్లిలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించగా, తక్షణ సమస్యల పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలు అందచేసినట్లు చెప్పారు. కరోనా కష్ట కాలంలో సైతం ఇచ్చిన మాట ప్రకారం 99 శాతం హామీలను అమలు చేసి రాష్ట్ర ప్రజలను ఆదుకున్నారన్నారు. సంక్షేమ పథకాలతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు విరజిల్లుతున్నాయన్నారు. ఎమ్మెల్యే బుర్రా ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధి బుక్‌లెట్‌ను అందచేశారు. తొలుత ఎర్రంరెడ్డి మోహన్‌రెడ్డి, గుజ్జుల బాలనర్సారెడ్డి, పులి రవి, బోడే కోటిరెడ్డి, బోడే కొండారెడ్డి, బోడి మూగిరెడ్డి, సంగటి యల్లమందారెడ్డి, సంగటి కొటిరెడ్డి, సర్పంచ్ రాజా, కృష్ణా, శీలం సుదర్శన్‌లు ఎమ్మెల్యే బుర్రాకు స్వాగతం పలికి, ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ అత్యాల జఘన్య, జెడ్పీటీసీ లక్ష్మీ కాంతం రెడ్డి, వైస్ ఎంపీపీ చెరుకూరి సతీష్ చౌదరి, కన్వీనర్లు జి.బొర్రారెడ్డి, ఓకేరెడ్డి, ఎంపీటీసీ కొండారెడ్డి, దత్తాత్రేయ రెడ్డి, రమేష్, సింగిల్ విండో అధ్యక్షుడు జయరామిరెడ్డి, అలవల నరసింహారెడ్డి, మేకల మాల్యాద్రి, ఏరువ నర్సింహా, మహేష్ నాగ్, రమేష్, సుధాకర్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ఇంటా సంక్షేమ వెలుగులు


ప్రభుత్వ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న వరికూటి అశోక్‌బాబు

- గడపగడపకు మన ప్రభుత్వంలో వరికూటి అశోక్‌బాబు

మర్రిపూడి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటా సంక్షేమ వెలుగులు వెల్లివిరుస్తున్నాయని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కాకర్ల సచివాలయం పరిధిలోని శివరాయునిపేట గ్రామంలో ఆదివారం పర్యటించిన వరికూటి అశోక్‌బాబుకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లిన అశోక్‌బాబు.. గత నాలుగేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు గురించి వివరించారు. గ్రామస్తులు తెలియజేసిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ పాలనలో ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరుతోందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఏ పథకం కావాలన్నా జన్మభూమి కమిటీల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, అలా ప్రజలు కష్టాలు పడకూడదనే ఉద్దేశంతో గ్రామ సచివాలయ వ్యవస్థకు జగనన్న శ్రీకారం చుట్టారన్నారు. ప్రజలకు చేస్తున్న మేలు చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు, ఎల్లోమీడియా ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, అయితే వాటిని ప్రజలు నమ్మడం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో చిమట సొసైటీ మాజీ అధ్యక్షుడు మొల్లల శివరామిరెడ్డి, సర్పంచ్ శివన్నారాయణ, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు కాశయ్య, అరేటి బాలరాజు, గ్రామ కన్వీనర్ మొల్లల రామిరెడ్డి, ఎస్‌కే సిలార్, వి.మల్లికార్జునరెడ్డి, అలికేపల్లి వెంకటరెడ్డి, సుబ్బయ్య, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అభయాంజనేయ జెండా ఉత్సవం


జెండాకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

పామూరు: అభయాంజనేయస్వామి జెండా ఉత్సవం అర్చకుల వేదమంత్రాలు, మేళతాళాల నడుమ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పామూరు మదన వేణుగోపాలస్వామి ఆలయంలోని అభయాంజనేయస్వామి మూల విగ్రహమూర్తికి అర్చకులు నారాయణం సత్యబాబు స్వామి అభిషేకం చేశారు. అనంతరం ఆకుపూజతో పాటు విశిష్ట పూజలు చేశారు. అనంతరం అభయాంజనేయస్వామి జెండామూర్తికి పూజలు చేసి వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ గడ్డం వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్యసంఘం మండల అధ్యక్షుడు యూల్చూరి బాలకొండలరావు, వాయినేని మాధవ, భక్తులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ఏఈగా శ్రీనివాసరావు

ఉలవపాడు: విద్యుత్ శాఖ ఏఈగా పువ్వాడ శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న ఏఈ నరసింహారావు బదిలీపై కందుకూరు వెళ్లగా యర్రగొండపాలెం నుంచి శ్రీనివాసరావు ఉలవపాడుకు బదిలీపై వచ్చారు. నరసింహారావు నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. మండల పరిధిలో విద్యుత్ సమస్యలు లేకుండా చూస్తామని ఆయన తెలిపారు. సమస్యలు ఉంటే వెంటనే తెలియచేయాలని తెలిపారు.

నాణ్యమైన బేళ్లు తీసుకురావాలి

టంగుటూరు: రైతులు నాణ్యమైన పొగాకు బేళ్లను వేలానికి తీసుకురావాలని నిర్వహణాధికారి శ్రీనివాసరావు సూచించారు. స్థానిక వేలం కేంద్రానికి సోమవారం కె.ఉప్పలపాడు గ్రామానికి చెందిన రైతులు 908 బేళ్లను వేలానికి తీసుకురాగా 866 కొనుగోలయ్యాయి. గరిష్ఠ ధర కేజీ రూ.200, కనిష్ఠ ధర రూ.160, సరాసరి ధర రూ.196.33 పలికింది. వేలంలో వివిధ కంపెనీల ప్రతినిధులు 21 మంది పాల్గొన్నారని నిర్వహణాధికారి తెలిపారు.

ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా అత్యుత్తమ ఫలితాలు


విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం, సర్పంచ్, ఉపాధ్యాయులు


సింగరాయకొండలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులతో ఉపాధ్యాయులు

సింగరాయకొండ: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఘనత సింగరాయకొండ జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలదేనని హెచ్ఎం డి.భారతి పేర్కొన్నారు. స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని జెడ్పీ స్కూల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఎం మాట్లాడుతూ.. మండలంలో వరుసగా ఐదోసారి అత్యుత్తమ ఫలితాలు సాధించామన్నారు. జార్జి శ్రీలేఖ 566 మార్కులు, షేక్ సమీరా 558 మార్కులు, మరో 8 మంది 500 పైగా మార్కులు సాధించారని వివరించారు. ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. ప్రతిభ చాటిన విద్యార్థినులను సత్కరించారు. టీచర్ ప్రభాకరరెడ్డి, ఉపాధ్యాయినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నూరుశాతం ఫలితాలు అభినందనీయం

హనుమంతునిపాడు: పదో తరగతి ఫలితాల్లో నూరుశాతం ఫలితాలు సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, గ్రామస్తులకు, గ్రామానికి మంచి పేరు తెచ్చిన విద్యార్థులకు గ్రామ సర్పంచ్ కొటికల అంకాలమ్మ, హెచ్ఎం కల్వ విజయలక్ష్మిలు అభినందలు తెలిపారు. సోమవారం చిన్న ముప్పళ్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు హెచ్ఎం విజయలక్ష్మి అభినందన సభను ఏర్పాటు చేశారు. సభలో గ్రామ సర్పంచ్ కొటికల అంకాలమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పదో తరగతి పరీక్ష ఫలితాలో 100 శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టి కార్పొరేట్ పాఠశాలలను తలదన్నేలా తీర్చిదిద్దడంతో విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారన్నారు. హెచ్ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయులు కుదారి రామోహన్, స్వప్న, నారాయణరెడ్డి, సీఆర్పీ కొటికల చిన్న బాదుర్ల, పాఠశాల ఎంఎంస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన డీఎస్పీ రామరాజు


డీఎస్పీ రామరాజును కలిసిన సీఐ, ఎస్సైలు

కనిగిరి రూరల్: కనిగిరి డీఎస్పీగా రత్నాకర రామరాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన తిరుపతి దిశ డీఎస్పీగా పనిచేస్తూ.. బదిలీపై కనిగిరికి వచ్చారు. స్థానిక పోలీస్ క్వార్టర్స్ భవనాల్లో ఏర్పాటు చేసిన తాత్కాలిక కార్యాలయ భవనంలో డీఎస్పీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. కనిగిరి డివిజన్‌గా ఏర్పడిన తర్వాత తొలిసారిగా కనిగిరికి ప్రథమ డీఎస్పీగా ఆర్ రామరాజు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు దర్శి డీఎస్పీ కనిగిరి డివిజన్‌కు ఇన్‌చార్జి డీఎస్పీగా ఉన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ రత్నాకర రామరాజు మాట్లాడుతూ స్థానిక పరిస్థితులపై పూర్తిగా అధ్యయనం చేసిన తర్వాత తక్షణ చర్యలు చేపడతామని తెలిపారు. అనంతరం డీఎస్పీని సీఐలు రామకృష్ణారెడ్డి, కె. శ్రీనివాసరావు, డివిజన్‌లోని అన్ని మండలాల ఎస్సైలు కలిశారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి


పెద్దబజార్‌లో స్థానికులతో మాట్లాడుతున్న డీఎస్పీ రామచంద్ర

కందుకూరు: పట్టణంలోని వ్యాపారస్తులు షాపుల్లో కచ్చితంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని డీఎస్పీ ఎ రామచంద్ర సూచించారు. విజుబుల్ పోలీసింగ్‌లో భాగంగా సోమవారం రాత్రి ఆయన పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి స్థానికులతో మాట్లాడారు. పొట్టి శ్రీరాములు పెద్దబజార్‌లో షాపుల యజమానులకు పలు సూచనలు చేశారు. భద్రతా దృష్ట్యా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, దీని వల్ల షాపుకు ఎవరు వస్తున్నారు, ఎవరు వెళ్తున్నారనే విషయాలు తెలుస్తాయని చెప్పారు. దొంగతనాలను అరికట్టేందుకు ఇవి ఎంతో ఉపయోగపడతాయని స్పష్టం చేశారు. కావున వ్యాపారస్తులు షాపుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, పోలీస్ పరంగా అవసరమైన అన్నీ చర్యలు తీసుకుంటామన్నారు. ఏ సమస్యలు ఉన్నా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సీఐ వెంకట్రావ్, పట్టణ ఎస్సై హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను ఉపయోగించుకోండి


గ్రంథాలయంలో సమ్మర్ కోచింగ్ క్యాంపు

ఉలవపాడు: విద్యార్థులు గ్రంథాలయాలనుఉపయోగించుకోవాలని భవన దాత సుచరిత, పీడీ శ్రీనివాసులు అన్నారు. ఉలవపాడులోని గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన సమ్మర్ కోచింగ్ క్యాంపును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య ద్వారానే అన్ని అవకాశాలు వస్తాయని మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. పిల్లలోని సృజనాత్మకత వెలికితీసేందుకు క్యాంపులు ఉపయోగపడతాయని తెలిపారు. గ్రంథపాలకుడు దాసరి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి


గుడ్లూరులో మాట్లాడుతున్న కార్యదర్శి మహేష్


కనిగిరిలో మాట్లాడుతున్న చైర్మన్ అబ్దుల్ గఫార్

గుడ్లూరు: విద్యార్థులు వేసవి సెలవుల్లో గ్రంథాలయాలకు వచ్చి పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పంచాయతీ కార్యదర్శి మహేష్, విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు ప్రసాద్ అన్నారు. స్థానిక ఎర్రాప్రగఢ గ్రంథాలయంలో చదవడం మాకు ఇష్టం కార్యక్రమంపై వేసవి ఉచిత శిక్షణ తరగతుల శిబిరాన్ని సోమవారం ప్రారంభించారు. చదువుల తల్లి సరస్వతిదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. గ్రంథపాలకుడు ఎల్.ప్రభాకర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు బిస్కెట్లు, మజ్జిగ ప్యాకెట్లు అందచేశారు.

సీఎస్‌పురం(పీసీపల్లి): వేసవి విజ్ఞాన శిబిరం స్థానిక తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రంలో సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. లెక్చరర్ ఎస్ వెంకట్రామయ్య మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులను గ్రంథాలయాలకు పంపడం ద్వారా అక్కడ ఉండే అనేక విజ్ఞాన సమాచారం పఠనం చేయడం ద్వారా విద్యపై ఆసక్తి పెరుగుతుందన్నారు. పిట్టా రంగస్వామి, ఎస్ ప్రమీల, గ్రంథపాలకుడు ఆళ్ల భాస్కర్‌రావు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన కేంద్రం ప్రారంభం

టంగుటూరు: స్థానిక గ్రంథాలయంలో సోమవారం వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభించినట్లు లైబ్రేరియన్ వర్ధనరాజు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో పుస్తక పఠనం చేయించి, కథలు చెప్పారు. జూన్ 11వ తేదీ వరకు శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు లైబ్రేరియన్ తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గ్రంథాలయానికి పంపాలని కోరారు.

కనిగిరి రూరల్: వేసవి విజ్ఞాన శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 35 రోజులు పాటు జరిగే ఉచిత సమ్మర్ క్యాంప్‌ను సోమవారం చైర్మన్ గఫార్ ప్రారంభించారు. ఎంఈఓ జె. ప్రసాద్‌రావు, హెచ్ఎం భారతి, రిసోర్స్‌పర్సన్ సుకుమార్, రాంగోపాల్, జాన్సన్, గోపి, ఫణి నరసయ్య, పాపారాయుడు, గ్రంథపాలకుడు అహ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలు పరిష్కరించాలి


స్పందనలో అర్జీలను స్వీకరిస్తున్న కమిషనర్

కందుకూరు అర్బన్: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎస్ మనోహర్ ఆధ్వర్యంలో స్పందన, డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్పందనలో ప్రజల వద్ద నుంచి స్వీకరించిన ప్రతి అర్జీని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సోమవారం మొత్తం 10 అర్జీలు వచ్చాయని, వీటినైంత త్వరగా పరిష్కరిస్తామన్నారు.

గ్రానైట్ రాళ్ల టిప్పర్ బోల్తా

ఉలవపాడు: గుడి మధ్యలో రెండు వైపులా మామిడిదుకాణాలు... ఇలాంటి పరిస్థితుల్లో గ్రానైట్ రాళ్లతో వెళుతున్న లారీ ఒక్కసారిగా దుకాణాల మధ్యలో ఉన్న గుడిపై బోల్తా పడింది. ఈ సంఘటన మండల పరిధిలో జాతీయరహదారిపై ఉలవపాడు దక్షిణ బైపాస్ సమీపంలో నాగేంద్ర స్వామి గుడి వద్ద సోమవారం జరిగింది. వివరాల్లోకి వెళితే. చీమకుర్తి నుంచి చేవూరు వైపు వెళుతున్న గ్రానైట్ లారీ డ్రైవర్ నిద్రమత్తులో మార్జిన్ దిగి గుడిని ఢీకొట్టింది. కొద్దిగా 20 అడుగులు తేడా జరిగి ఉంటే మామిడి దుకాణాలలోకి వెళ్లిపోయి ఉండేది. గుడి మీద పడడం వలన ప్రాణ నష్టం లేకుండా పోయింది. పెద్దప్రమాదం తప్పిందని మామిడి దుకాణ యజమానులు అంటున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


నాగేంద్రస్వామి గుడిమీద బోల్తాపడిన ట్రిప్పర్

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన ఫలితాలు

కనిగిరి రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులే పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మెరుగైన ఫలితాలు సాధించారని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పది పరీక్షా ఫలితాల్లో స్థానిక జెడ్పీ బాలికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు తేజస్విని 571, అర్షియా 556 మార్కులు సాధించడంతో సోమవారం వారిద్దరిని అభినందించి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా హెచ్ఎం భారతీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ జె.ప్రసాద్‌రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న విద్యా పథకాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడ్డాయన్నారు.

వైఎస్సార్ చేయూత పథకంతో రైతులకు లబ్ధి

– పశుసంవర్ధక శాఖ జేడీ బేబీరాణి

టంగుటూరు: వైఎస్సార్ చేయూత పథకం కింద ఎక్కువ మంది రైతులు లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ జేడీ బేబీరాణి ఆదేశించారు. మండలంలోని ఎం. నిడమానూరు పశువైద్యశాలను జేడీ సోమవారం తనిఖీ చేశారు. సక్రమంగా రిజిస్టర్లు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. గాలికుంటు నివారణ టీకాల ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. పశుపోషకులకు సబ్సిడీపై టీఎంఆర్ దాణా, కిసాన్ క్రెడిట్ కార్డులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డాక్టర్ ధనలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు గంగమ్మ తిరునాళ్ల

పీసీపల్లి: మండల పరిధిలోని వెంగళాయపల్లిలో పాలేటి నది ఒడ్డున వెలసిన పాలేటి గంగమ్మ తిరునాళ్లు మంగళవారం ఘనంగా నిర్వహించనున్నారు. 3వ రోజైన సోమవారం ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగమ్మ తల్లికి మహిళలు పెద్ద సంఖ్యలో కుంకుమపూజలు చేశారు. యాదవులకు ప్రముఖ ఉత్సవం కావడంతో మండలానికి చెంది ఇతర పట్టణాల్లో స్థిరపడిన ప్రజలు భారీగా ఈ ఉత్సవానికి హాజరవుతారు. భక్తులు భారీగా హాజరు కానుండటంతో అన్నదానానికి భారీ ఏర్పాట్లు చేశారు. తిరునాళ్ల ఉత్సవంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు ప్రభలు కూడా ఏర్పాటు చేయనున్నారు.